# జగనన్న ప్రభుత్వంలో రైతులకు మేలు : ఎమ్మెల్యే

## రైతు భరోసాలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-కొత్తూరు : రైతులకు అన్నివేళలా మేలుచేసేది సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శుక్రవారం ఆమె కొత్తూరు 1 రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులకు సున్నా వడ్డీ, భరోసా ఆర్థిక సహాయం, ఇంఫుట్ సబ్సిడీ సకాలంలో విత్తనాల సరఫరా లాంటి ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతన్నలకు వ్యవసాయ అనుబంధ యంత్రాలను సబ్సిడీపై లభిస్తున్నాయి. భూసార పరీక్షా కేంద్రం కొత్తూరులో ఉందని అన్నారు. రైతులు వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్నికి 21 రోజుల్లోగా డబ్బులు చెల్లించేటట్లు సచివాలయ సిబ్బంది సహకరిస్తారని ఎమ్మెల్యే శాంతి అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎఎంసి. చైర్మన్ గోగుల మాధవి ఎఎంసి చైర్మన్ చింతాడా సూర్యనారాయణ, స్థానిక సర్పంచ్ పడాల కృష్ణవేణి. ఎంపీటీసీ గండివలస రత్న కుమారీ వైసీపీ నాయకులు గోగుల వర ప్రసాద్ నాయుడు గండివలస ఆనంద్ రావు పడాల లక్ష్మణరావు అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధికల్పనకు పెద్దపీట : జెడ్పీ చైర్‌పర్సన్

విశాలాంధ్ర-సోంపేట : నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ పేర్కొన్నారు. సోంపేట పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సీడాప్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయ నిర్వహణలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపడమే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయమని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతి నియోజకవర్గంలోను, మండల కేంద్రాల్లోను మెగా జాబ్‌మేళా కార్యక్రమాలు నిర్వహించి పెద్ద సంఖ్యలో యువతీ యువకులకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, కంచిలి ఎంపిపి పైల దేవదాసురెడ్డి, మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, స్థానిక సర్పంచ్ నగిరి ప్రభావతమ్మ, వజ్జ మృత్యుంజయరావు, ఇప్పిలి కృష్ణారావు, ఎంపిటిసి పొడుగు కామేష్, బొమ్మిడి ధర్మారావు, ఎపిఎం రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాల్లో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు

## హౌసింగ్ సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం

విశాలాంధ్ర-పొందూరు: సర్కారు ఆశించిన ఇళ్ల నిర్మాణాల్లో బాధ్యతారహితంగా నిర్లక్ష్యంతో హౌసింగ్ అధికారులు అడుగులు వేస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ బాలాజీ లాఠకర్ హౌసింగ్ శాఖ అధికారులు పై మండిపడ్డారు. మండలంలోని నరసాపురం, రాపాక, కొంచాడ సచివాలయాల పరిధిలోగల జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు, సచివాలయ భవన నిర్మాణాలుపై ఏఈ వెంకటరమణను వివరాలు విపులంగా చెప్పాలంటూ వేసిన ప్రశ్నకు సమాచారం లేకపోవడంతో మండిపడ్డారు.ఇళ్ల నిర్మాణాల ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలపై అలసత్వం చూపిస్తే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. రాపాక సచివాలయంలో నిర్మాణాల్లో ఉన్న ప్రాధాన్యత భవనాలను పరిశీలించారు. అనంతరం కొంచాడ సచివాలయంలో తనిఖీలుచేసి రికార్డులను పరిశీలించారు. సచివాలయ కార్యదర్శి పనితీరుపై ఆగ్రహించారు. గ్రామాల్లోపారిశుధ్య కార్యక్రమాలు చేయడంలో ఇంత నిర్లక్ష్యమంటూ మండిపడ్డారు. 24 గంటల్లో పరిసరాల పరిశుభ్రంగా చేసి వెంటనే ఫోటోలు తనకు పెట్టాలని లేదంటే తగిన చర్యలలో భాగంగా సస్పెన్షన్ తప్పదనిహెచ్చరికలు జారీ చేశారు. సచివాలయ భవనాన్ని వేగవంతంగా పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం నరసాపురం సచివాలయం సందర్శించి రికార్డులను సంక్షేమ పథకాల అర్హత జాబితాను పరిశీలిం చారు. సచివాలయ సిబ్బంది ఎవరా అనేది గుర్తులు తెలియని విధంగా పనిచేస్తారా? యూనిఫారం ధరించకుండా పనిచేస్తున్న సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలు పలికితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సర్కారు కలలగన్న సచివాలయాల పనితీరు ప్రగతి బాటలో నిలపాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో తాసిల్దార్ గణపతి, ఎంపీడీవో హరిహరరావు మండల అధికారులు పాల్గొన్నారు.

# భూ యజమానులపై 'వైసీపీ' కార్యకర్త దాలినాయుడు దౌర్జన్యం

విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలోని శ్రీదేవినగర్ కాలనీలో భూ యజమానులపై వైసిపి కార్యకర్త పొన్నాన దాలినాయుడు దౌర్జన్యం రోజు రోజుకు ఎక్కువవుతోంది. ప్రభుత్వ స్థలాలు, పొరంబోకు స్థలాలు, వివాదస్పద స్థలాలు తక్కువ ధరలకు కొనుగోలు చేసి, కాలం గడుపుతున్న దాలినాయుడు, నేడు శ్రీదేవినగర్ కాలనీకి చెందిన విశ్వాస శారద, తండాసి హేమలత, విశ్వాస కల్పన, విశ్వాస ఉమామహేశ్వరరావు తదితరులు కొనుగోలు చేసుకున్న నాలుగు జిరాయితీ స్థలాలను ఆక్రమించుకునేందుకు రూపకల్పన చేస్తున్నాడు. లక్షలు విలువ చేసే స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు తన అనుచరులతో స్థలంపైకి వచ్చి, భూ యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. స్థలానికి సంబంధించి కోర్టు వారు ఇంజక్షన్ ఆర్డర్ మాకిచ్చారని సంబంధిత యజమానులు చెప్తున్నా, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ తన అనుచరులతో స్థలంలో పనులు చేయించేందుకు దాలినాయుడు వెనుకాడటంలేదు. గత రెండు సంవత్సరాల నుండి జిరాయితీ స్థలంపైకి వచ్చి, స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని, గతంలో కిడ్నాప్, పలు ఖరీదైన స్థలాల ఆక్రమణల కేసుల్లో నిందితునిగా వున్న దాలినాయుడుపై వైసిపి అధిష్టానం చర్యలు తీసుకోవాలని శ్రీదేవినగర్ కాలనీ వాసులు కోరుతున్నారు.

# గిరిజన గ్రామాల్లో ఇంటింటికి సిరిపురం

## 'ఒక్క అవకాశం' టీమ్ సిరిపురం కర పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-కొత్తూరు: మండలంలో గొట్టిపల్లికేసరి గూడ, ఇరపాడు, పుల్ల గూడ, జొన్నలు గూడ గిరిజన గ్రామాలలో ఇంటింటికి సిరిపురం కార్యక్రమంలో సిరిపురం అనుచరులు, మిత్ర బృందం కలిసి ప్రతి ఇంటికి వెళ్లి సిరిపురం కరపత్రాలు పంపిణీ చేసి సిరిపురం తేజేశ్వర్ రావు యొక్క విధి విధానాలను వివరించారు. పార్టీ ఏదైనా పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయంగా పోటికి సిద్ధమైన సిరిపురం తేజేశ్వర రావులాంటి స్థానిక నాయకులు మన నియోజవర్గ అభివృద్ధి కోసం చాలా అవసరమని, ఈ సందర్భంగా మాట్లాడిన పడాల షణ్ముఖరావు అన్నారు. అందరం కలిసి ఆయనని అసెంబ్లీకి పంపిస్తే మన నియోజకవర్గం అభివృద్ధి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పడాల షణ్ముఖరావు, గెద్దం తారకేశ్, పడాల తిరుపతిరావు, మామిడి మోహన్ రావు, సిరిపురం యువసేన తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి : తెలుగుదేశం పార్టీ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి సాధించిందని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని కొత్త కొత్త కొజ్జిరియ గ్రామంలో ఎంపీ నిధులతో కమ్యూనిటీ భవనానికి భూమి పూజ కార్యక్రమం ఎమ్మెల్యే అశోక్ చేతులు మీదిగా చేపట్టారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ హయాంలోని జరిగిందని అన్నారు. ఎంపీ నిధులతో మారుమూల గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్వి రమణ, సంతోష్ కుమార్ పట్నాయక్,రంగా రౌలో తదితరులు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లి హుండీ ఆదాయం రూ.5.61వేలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయప్రాంగణంలో గల ధర్మహుండీల ద్వారా రూ. 5,61,204.00లు ఆదాయం వచ్చిందని కొత్తమ్మతల్లి కార్యనిర్వాహాధికారి వి.వి.సూర్యనారాయణ శుక్రవారం తెలిపారు. శ్రీకాకుళం దేవాదాయశాఖ సీనియర్ సహాయకులు, ఆలయ పర్యవేక్షణాధికారి జి.వి.బి ఎస్.రవికుమార్ ఆద్వర్యంలో 63రోజులకు ఈ హుండీల లెక్కింపు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బోయిన మాధవి, బోయిన క్రిష్ణారావు, కమిటి సభ్యులు ఎం. అప్పాజీ, డి. వెంకటేశ్వం, దేవాదాయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రీక్స్ పోటీల్లో సత్యవరం విధ్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర-నరసన్నపేట : మండలంలోని సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విధ్యార్థినులు గ్రీక్స్ పోటీల్లో తమ ప్రతిభను కనబర్చారు. ఉర్లాంలో జరిగే ఈ పోటీల్లో సీనియర్ వాలీ బాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన సౌజన్య, హారిక, రమ్య, వసుంధర, అనిత, సుస్మిత పాల్గొని, విజేతలుగా నిలిచారు. అలాగే కబడ్డీ పోటీల్లో ద్వితీయ బహుమతి గెల్చుకున్నారు. క్రీడల్లో విజేతలైన విధ్యార్థినులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జై.కృష్ణంరాజు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, బాలరాజు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలియచేశారు.

## మృతుల కుటుంబానికి తక్షణ సాయం అందజేత

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కార్యాలయంలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు బెసాయి అప్పన్న, నగవంశం మోహనరావులు ఇటీవల మృతి చెందారు. శుక్రవారం మృతుల కుటుంబాలకు ఎపిసిఓఎస్ సంస్థ ద్వారా తక్షణ సహాయం కింద ఒక్కొక్కరి 15వేల రూపాయలు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు అందజేశారు. కార్యక్రమంలో ఎపిసిఓఎస్ అధికారి బొంగి నాగ ప్రసాద్, కమిషనర్ టి.రాజగోపాలరావులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం అవినీతి మయం

విశాలాంధ్ర-మందస: వైసీపీ ప్రభుత్వం అవినీతి మయమైందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరీషా అన్నారు. శుక్రవారం దున్నవూరులో ఇదేం ఖర్మరా మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆమె పాల్గొని వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి గురించి ధ్వజమెత్తారు. కార్యక్రమంలో దుర్యోధన, దాసరి తాతారావు, లింగరాజు, రుద్రయ్య, నవీన్ యాదవ్, ధనుంజయలు పాల్గొన్నారు.

# మత్స్యకారుల గ్రామాలకు మరింత అభివృద్ధి

## మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టి నవరత్నాలు వంటి సంక్షేమ పథకాలే 2024 ఎన్నికల్లో గెలిపిస్తాయని రాష్ట్ర మత్స్య, పశుసంర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం హుకుంపేట పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రతిఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు అనుకూలమైన నువ్వలరేవు-మంచినీళ్లపేట జెట్టిని, హార్బర్‌గా మారుస్తానని, భావనపాడు పోర్టు త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చి భూమి పూజ చేస్తారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి చీడపురుగులా తయారయ్యాడని అన్నారు. జగన్మోహనరెడ్డి పెట్టిన సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక వైసీపీ పార్టీ మీద దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మామిడి భాస్కరరావు, ఎంపిటిసి ముకుందం, రాష్ట్ర పోలీసు హౌసింగ్ డైరెకర్ సూరాడ రాజేశ్వరిప్రసాద్, ఎంపిపి నీలవేణి ఉదయ్‌కుమార్, జిల్లా జెడ్‌పిటిసి వైస్‌చైర్మన్ పాలిన శ్రావణిశ్రీనివాసరావు, మండల వైసీపీ అధ్యక్షులు పి.గురయ్యానాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధు, ఎపిజి దేవరాజు, తహశీల్దార్ అప్పలస్వామి పాల్గొన్నారు.

**పంట పొలాలు పరిశీలన :** అనంతరం సీతాపురం గ్రామ సమీపంలో సాగునీరు అందక ఎండిపోయిన పంట పొలాలను రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పరిశీలించారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ సి.ఈ.వోతో పోన్‌లో చర్చించారు. మంత్రితో పాటు ఇరిగేషన్ డైరెక్టర్ మల్లా రవికుమార్ ఉన్నారు.

# శాశ్వత భూ హక్కు పత్రాలతో ఎంతో లాభం : ఎమ్మెల్సీ దువ్వాడ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలు అందజేసి సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో మేలు చేశారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ అవరణలో శుక్రవారం రీ సర్వే పూర్తయిన 8 గ్రామాల్లో 856 మంది రైతులకు భూహక్కు పత్రాలను తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్‌ల ఆద్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం భూసర్వే ఎంతో ప్రతిష్టగా తీసుకుని నిర్వహిస్తోందన్నారు. ఎటువంటి పొరపాట్లు జరగకుండా అత్యాధునిక పరికరాలతో సర్వే జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు మండలంలో 11 గ్రామాల్లో సర్వే పూర్తిచేయగా, అందులో 8 గ్రామాలకు చెందిన ప్రజలకు శాశ్వత భూహక్కు ప్రతాలను అందజేయటం జరిగిందన్నారు. ఈ విషయంలో ఎక్కడా అవినీతికి తావులేకుండా ఆధికారులు చూడాలన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో ఇటువంటి సర్వే జరగడం లేదన్నారు. సర్వే అనంతరం గ్రామాల్లో ఎటువంటి వివాదాలు ఉండవన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, జిల్లా రైతుభరోసా అడ్వైంజరి కమిటీ సభ్యులు కవిటీ రామరాజు, మండల పరిషత్ ఉపాధ్యాక్షుడు బోయిన నాగేశ్వర రావు, దుక్క రోజారామక్రిష్ణ, మండల ప్రత్యేకాధికారి మంద లోకనాథం, సర్పంచ్‌లు కాళ్ళ సంజీవరావు, గురువెళ్ళి కేశవరావు, నూక సత్యరాజ్, బమ్మిడి గణపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా జగనన్న కాలనీల గృహాలు నిర్మాణం

## ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస : రాష్ట్రంలో అన్ని వర్గాల వారి సంక్షేమమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంతిమ లక్ష్యమని శాసన సభాపతి తమినేని సీతారాం పేర్కొన్నారు. శుక్రవారం ఆముదాల పట్టణంలో జగనన్న కాలనీల ఇళ్ల నిర్మాణం ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ పలు సంక్షేమ పథకాల అమలతో ప్రభుత్వంపట్ల ప్రజల్లో భరోసా కల్పించిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. కూడు, గూడు అనేవి ప్రతి ఒక్కరికి కనీస అవసరాలు అన్నారు. వాటిని నెరవేర్చేందుకు ఇల్లులేని ప్రతిఒక్క నిరుపేదకు ప్రభుత్వమే పక్కా గృహాలు నిర్మించి ఇచ్చే విధంగా జగనన్న కాలనీలు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇల్లు నిర్మాణానికి అవసరమయ్యే స్థలాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇల్లు నిర్మాణం చేపట్టడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం అన్నారు. సేకరించిన స్థలంలో నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయన్నారు. ఆముదాలవలస నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా గృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.

# వలసల నివారణ ఉపాధి పథకమే అంతిమ లక్ష్యం : డ్వామా పీడీ

విశాలాంధ్ర-సారవకోట: గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు ఉపాధిని చూపించడం ద్వారా వలసలు నివారించడం, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, జలవనురులను పునరుద్ధరించడం, భూగర్భ జలమట్టాన్ని పెంపొందించడం ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశమని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పాదక సంచాలకులు జీవి చిట్టి రాజు పేర్కొన్నారు. శుక్రవారం సారవకోట మండల ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ పథకం సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది సమన్వయం చేసుకొని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి అంచనాలు రూపొందించాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీలోనూ పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. లేబర్ కాంపోనెంట్ పనులు ఎంత ఎక్కువగా జరిగితే అదే స్థాయిలో మెటీరియల్ పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు అవుతా యని అన్న పీడీ తద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు పెంపొందించేందుకుగాను అంతర్గత రహదారులు, లింకు రోడ్లు, వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు నిర్మించుకోవచ్చు అన్నారు. పని ప్రదేశాలలో వేతనదారులకు వారు చేయవలసిన పనిపై అవగాహన కల్పించాలని, కొలతలమేర పనులు చేయించాలని తెలిపారు. గరిష్ట వేతనం రూ 250 వచ్చే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్లాంటేషన్ పనుల పట్ల ప్రత్యేక దృష్టిని సాధించాలని, పోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు యడ్ల అసిరయ్య, జి రామారావు, ఎంపీడీవో డి విశ్వేశ్వరరావు, ఏపీఓ సత్యమూర్తి, ఇతర ఉపాధి హామీ పథకం సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# శాశ్వత భూహక్కు చారిత్రాత్మకం : చైర్‌పర్సన్ విజయ

విశాలాంధ్ర-సోంపేట : రైతాంగానికి ఆధునాతన పద్ధతుల ద్వారా భూములను రీసర్వే చేపట్టి శాశ్వతంగా భూహక్కు కల్పించేందుకు ప్రభుత్వం పెద్దఎత్తున కృషి చేస్తుందని ఇటువంటి కార్యక్రమం ఎంతో చారిత్రాత్మకమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఈ మండలం పలాసపురంలో శుక్రవారం రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ తడక జోగారావు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో భూహక్కు పత్రాలను చైర్‌పర్సన్ విజయ పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతుల మధ్య ఎటువంటి తగాదాలకు, విబేధాలకు తావు లేకుండా గతం నుంచి భూముల వ్యవహారంలో ఎదురౌతున్న వివాదాలకు చెక్ పెట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్.రమేష్‌కుమార్, రీసర్వే డిటీ గౌరీశంకర్, జెడ్పీటిసి తడక యశోద, పంచాయతీ కార్యదర్శి కామేశ్వరరావు, వీఆర్వో చంద్రకళ, ఎంపిటిసి పోలాకి రమణమూర్తి, మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు సంక్షేమం : ఎమ్మెల్యే ధర్మాన

విశాలాంధ్ర-జలుమూరు : గడపగడపకు సంక్షేమం అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. జలుమూరు మండలం గొటివాడ గ్రామంలో ఎంపీపీ వాన గోపి ఆధ్వర్యంలో గడవగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన గడప గడపకు వెళ్లి ఇవ్వటివరకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించి కరపత్రాలను అందజేసి ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

## ఉపాధి పనులపై తనిఖీలు

విశాలాంధ్ర-మందస: మండలంలో 2020-21, 2021-22 సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులపై ఈనెల 3వ తేదీ నుంచి సామాజిక తనిఖీ బృందాలు జరిగిన పనులపై తనిఖీ చేస్తారు. ఈ మేరకు మందస ఉపాధి కార్యాలయంలో సామాజిక తనిఖీ బృందాల సభ్యు లకు తనిఖీలపై అవగాహన కల్పించారు. కార్య క్రమంలో జిల్లా విజిలెన్సు అధికారి బి.లవరాజు, బి.లవకుమార్, ఎంపిడివో వాయిల పల్లి తిరుమల రావు, ఏపీవో బి.వి.హరిక్రిష్ణ, పి.ఆర్, ఆర్‌డబ్ల్యు ఎస్, ఐటిడిఏ ఇంజనీరింగ్ శాఖల ఎ.ఇలు కృష్ణారావు, ప్రసన్నకుమార్, తవిటినాయుడు, స్టేట్ రిసోర్సు పర్సన్ సింహాద్రిలు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంత పాఠశాలలను అధికారుల బృందం తనిఖీ

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం గొట్టిపిల్లి గిరిజన ప్రాంతాల్లోని బుతాలగూడ, గొట్టిపిల్లి ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలు, గోట్టిపిల్లిలో నున్న విరిజనాశ్రమ పాఠశాల ను ఏఎంవో కోటిబాబు, సీఎంవో చిరంజీవులు, జిసిడివో రాములమ్మ లు శుక్రవారం పరిశీలించారు ఎఫ్ఏ2 పరీక్షలు నిర్వహణ, మధ్యాన్న భోజన నిర్వహణ ను తనిఖీలు చేశారు టీఎంఎల్ లేసన్ కు సంబంధించి టీచర్లు డైరీ ని ఈ అధికారుల బృందం పరిశీలించారు మొత్తానికి భూతల గూడ, గోట్టిపిల్లి పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఈ అధికారుల బృందం సంతృప్తి వ్యక్తం చేసింది.

## ముగిసిన బాలబాలికల అతల పోటీలు

విశాలాంధ్ర-కొత్తూరు : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోగత మూడు రోజులుగా సాగిన మండలస్థాయి బాలబాలికల ఆటల పోటీలు గురువారం ముగిశాయి. ముగింపు వేడుక కు హాజరైన కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి ఎఎంసి చైర్మన్ గోగుల మాధవి ప్రతినిధి గోగుల వరప్రసాద్ నాయుడులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆటల్లో విజేతలగా నిలిచిన వారిని అభినందించారు. ఇక్కడ విజేతలు జిల్లా స్థాయిలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ వడం శ్రీనివాస్, స్థానిక నాయకులు పడాల లక్ష్మణ్‌రావు, హైస్కూల్ హెచ్.ఎం.శ్రీధర్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.4.30 లక్షలతో సీసీ రహదారి నిర్మాణం

విశాలాంధ్ర-పొందూరు : మండలం పిల్లల వలసలో అసిరితల్లి అమ్మవారి గుడివద్ద సీసీ రహదారి నిర్మాణం చేపట్టినట్లు శుక్రవారం సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.4.30 లక్షలతో సీసీ రహదారితోపాటు క్షరక్షణగోడను నిర్మించినట్లు ఆయన పేర్కొన్నారు. అసిరితల్లి అమ్మవారి గుడివద్ద రహదారి నిర్మాణం చేపట్టడంపై గ్రామస్థులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈయనతో పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్ పవన్కుమార్, పీఆర్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## బాధ్యతలను చేపట్టిన విద్యుత్ శాఖ ఏఈ

విశాలాంధ్ర-పొందూరు: పొందూరు విద్యుత్ శాఖ ఏఈగా పైడి దుర్గాప్రసాద్ శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. ఈయన విశాఖపట్నంలోని నర్సీపురం ఏఈగా పనిచేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఇన్చార్జి ఏఈగా ఉన్న రవికాంత్ నుండి ఈయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యుత్శాఖ సిబ్బంది ఈయనకు అభినందనలు తెలిపారు.

# స్టిక్కర్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి

**అక్కడ బటన్ నొక్కితే బుడ్డి తాగుతున్నారు**
**ప్రభుత్వం, సీఎంపై విరుచుకుపడ్డ అచ్చెన్నాయుడు**

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : పాత పనులు పైనే రంగులు వేసి, మెరుగులు దిద్ది స్టిక్కరింగ్ చేస్తున్న ముఖ్యమంత్రి, స్టిక్కర్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. అక్కడ బటన్ నొక్కితే ఇక్కడ బుడ్డీలు తాగుతున్నారని, ఇదే ముఖ్యమంత్రి అభివృద్ధి అని ఎద్దేవా చేశారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం, చెట్లతాండ్రలో ప్రారంభించారు. రాష్ట్రంలో మరో పార్టీ ఉండకూడదని, తానే 30 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండాలని ఆశ పడుతున్నాడని, చంద్రబాబు అసమర్ధుడని అంటున్నారని ఆయన అన్నారు. ఇప్పుడు గెలుపొందిన కొంతమంది సర్పంచ్, ఎంపీటీసీలు చీమ టపాకాయలులాగా పేలిపోతున్నారని, అచ్చెన్నాయుడు కన్నెర్రచేస్తే ఏమవుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపాను గెలిపించిన ప్రజలు, టీచర్లు, అధికారులు వారి చెప్పులతో వారే కొట్టుకుంటున్నారన్నారు. సంతబొమ్మాళిలో పనిచేసిన ఇద్దరు ఎస్ఐలు, టెక్కలి సిఐ, ఈరాష్ట్రంలో ఏమూల దాగున్న విడిచిపెట్టేది లేదని, పుట్టగతులు లేకుండా చేస్తానని, ఇప్పటికే ఒక సిఐ పరిస్థితి మీ అందరికీ తెలుసని అన్నారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వంలో స్కామ్‌లు, ఇసుక మాఫియా, ప్రాజెక్టులు, కట్టడాలపై విమర్శలు కురిపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు బీమారావు, ఎల్ ఎల్ నాయుడు, వెలమల విజయలక్ష్మి, రెడ్డి అప్పన్న, గోవిందరాజులు, అజయ్ కుమార్, అసిరినాయుడు, ధర్మఅర్జునరెడ్డి,సూరాడ దాసురాజు, కుచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, కుచెట్టి భానుప్రకాశ్, అప్పిని వెంకటేష్, అరుణ్ కుమార్, సవ్వాన ప్రసాదరావు, పరిపటి రాజశేఖర్, కర్రీ బాలకృష్ణ, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతో విజ్ఞానం : టెక్కలి సీఐ

విశాలాంధ్ర-టెక్కలి : పుస్తక పఠనంతో విజ్ఞానం లభిస్తుందని టెక్కలి సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్యచంద్ర మౌళి అన్నారు. టెక్కలి మండల కేంద్రంలో పాత బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద సంచార పుస్తకాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి ఆధునికకాలంలో సెల్ ఫోన్లకు, టీవీలకు అలవాటు పడినప్పటికీ పుస్తకంపై ఉన్న మమకారం నేటికీ కొనసాగుతూ వస్తుందని ఆయన అన్నారు. పుస్తకాలు చదవడం ద్వారానే విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని, ఎంతోమంది గొప్ప నాయకులు పుస్తకాలు చదివి ఉన్నత శిఖరాలు చేరగలిగారని, మెరుగైన సమాజం స్థాపించాలంటే పుస్తక పఠనం ఎంతైనా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సంచార వాహనం ద్వారా పుస్తకాలను ప్రజల చెంతకు చేరవేస్తున్న విశాలాంధ్ర యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ ఇంత మంచి అవకాశాన్ని టెక్కలి పట్టణ ప్రజానీకం వినియోగించు కోవాలని ఆయన కోరారు. ఈకార్య క్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్.యుగంధర్, సిపిఐ టెక్కలి మండల కార్యదర్శి పి.సింహాచలం, డిహెచ్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.గోపి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎ.షణ్ముఖరావు, విశాలాంధ్ర సిబ్బంది ఎమ్ డి.నజీర్ ఖాన్, ఎన్. ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులతో సమన్వయం పెంపొందించుకోవాలి

## జిల్లా నీటియాజమాన్య సంస్థ పాదక సంచాలకులు జీవి చిట్టిరాజు

విశాలాంధ్ర-మెళియాపుట్టి : ఉపాధి హామీ పథకంలో గ్రామాలలో పనిచేస్తున్న సిబ్బంది స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులతో మరింతగా సమన్వయం పెంపొందించుకొని స్థానికంగా అక్కడ వేతనదారులకు కావలసిన పనులను రూపొందించాలని జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు జీవి చిట్టిరాజు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు ఉపాధిని కల్పించి వలసలు నివారించడం, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, జలవనురుల పునరుద్ధరణ, భూగర్భ జలమట్టాన్ని పెంపొందించడం తదితర కార్యక్రమాల నిర్వహించేందుకు కలెక్టర్ ఆదేశాలమేరకు మండల కేంద్రంలో గల వెలుగు కార్యాలయంలో శుక్రవారం మండల ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులతో ఉపాధి హామీ పథకం సిబ్బంది సమన్వయం చేసుకొని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి అంచనాలు రూపొందించాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు, లింకు రోడ్లు, వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు నిర్మాణాలు చేపట్టవచ్చునన్నారు. ఈసమావేశంలో ఆయనతో పాటుగా ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్, ఎంపీడీవో చంద్రకుమారి, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ఏపీడీలు యుగంధర్, రవి, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

## ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

**విశాలాంధ్ర-కోటబొమ్మాళి :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుభరోసా కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోగల జీయన్నపేట గ్రామ రైతుభరోసా కేంద్రంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళితో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫులో రైతులు సాగుచేసి పంటను రైతుభరోసా సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా కొనుగోలు చేయాలని వారికి పిలుపునిచ్చారు. రైతులు రైతుభరోసా కేంద్రాలనే ధాన్యం విక్రయించి ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధర పొందాలన్నారు. అలాగే ఖరీపు ధాన్యంలో తేమ శాతం తగ్గించి, నాణ్యత గల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరే విధంగా రైతులు సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏడీఏ ఆర్. రవిప్రకాష్, తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, జిల్లా రైతుభరోసా అడ్వైజరి కమిటి సభ్యులు కవిటి రామరాజు, ఎంపీటీసీ నంబాళ రాజశేఖర్, వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు, సర్పంచ్ బలగ సూర్యారావు, నూక సత్యరాజ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యం నివారణలో విద్యార్థుల పాత్ర కీలకమైనది

**విశాలాంధ్ర-నరసన్నపేట :** రోజు రోజుకి పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించటంలో విద్యార్థుల పాత్ర కీలకమైనదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత అన్నారు. శుక్రవారం జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం సందర్భంగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్, లత మాట్లాడుతూ మొక్కలు అధికంగా పెంచటం వలన కాలుష్యం నివారించవచ్చని, అలాగే ప్లాస్టిక్ వినియోగం కళాశాల ప్రాంగణంలో పూర్తిగా నిషేధించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, శాంతి హేమ్, అధ్యాపకులు, పి.అనూష, పి.ఢిల్లేశ్వరరావు, ఎస్.పరమేశ్వరరావు, ఎం.హారిక, ఏ.పవిత్ర, వేంకటేశ్వరరావు, పల్లవి, రెయ్యమ్మ, డా.పి.త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వినియోగదారుల మండలి ఉపాధ్యక్షుడుగా ఇందిరాప్రసాద్

**విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం :** నగరానికి చెందిన వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ గేదెల ఇందిరాప్రసాద్ జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిటీ ఉపాధ్యక్షుడుగా నియమిస్తూ సంబంధిత అసోసియేషన్ వారు నియామకపత్రాన్ని అందజేశారు. శుక్రవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో స్టార్ వాకర్స్ క్లబ్ సభ్యుల సమక్షంలో ఈ నూతన నియామక పత్రాన్ని ఇందిరాప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు శాసపు జోగినాయుడు మాట్లాడుతూ వివిధ రంగాల్లో తనదైన ముద్ర వేసుకొని, అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరి మన్ననలు పొందుతూ అజాతశత్రువుగా పేరుగాం చిన వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ గేదెల ఇంద్రప్రసాద్‌కు జాతీయ స్థాయిలో వినియోగదారుల హక్కులు పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఉపాధ్యక్షు లుగా నియమిస్తూ నియామకపత్రాన్ని అందజేయడం ఎంతో ముదావహం అన్నారు. ఇంటాక్ శ్రీకాకుళం జిల్లా కోకన్వీనర్ వావిలపల్లి జగన్నాథ నాయుడు మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా, సమాజంలో అన్నివర్గాల ప్రశంసలు పొందిన ఇందిరాప్రసాద్ భవిష్యత్తులో వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. అనేక సామాజిక సేవలు చేపడుతూ వాకర్స్ ఉద్యమానికి పునాదులు వేసిన ఇందిరాప్రసాద్ అందరివానిగా పేరుగాంచారని కొనియాడారు. కన్స్యూమర్స్ రైట్స్‌పై పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు బి.వి. రవిశంకర్, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతి నిధులు, డాక్టర్ గంజి ఎజ్రా, బి.దేవీప్రసాద్, పాలిన ప్రసాద్, నల్లబాటి కృష్ణమూర్తి, గోలి సంతోష్ కుమార్, గోలీ ఉమామహేశ్వరరావు, రైటర్ కామేశ్వరరావు, ఎం.మల్లిబాబు, ఎస్.సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీల్లో మౌళిక వసతులకు కృషి

## ఎంపీపీ ఆరంగి మురళీధర్

**విశాలాంధ్ర-నరసన్నపేట :** మండలంలోని ఎస్సీ కాలనీల్లో మౌళిక వసతులకు తన వంతు కృషి చేస్తానని ఎంపిపి, ఆరంగి మురళీధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని సత్యవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో జిల్లా పరిషత్ నిధులు రూ. 1లక్షతో ఏర్పాటు చేసిన బోరు బావిని ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సంధర్భంగా మురళీధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజానీకానికి త్రాగునీరు ఇంటింటికి అందించేందుకు సన్నాహాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, ఇప్పిలి నీలంరాజు, సీర సూర్యనారాయణ, స్థానికులు, యగళ్ళ చిన్ననర్సునాయుడు, కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపట్ల అవగాహన పెంచుకోవాలి

## జూనియర్ సివిల్‌జడ్జి హరిప్రియ

**విశాలాంధ్ర-కోటబొమ్మాళి :** విద్యార్థి దశనుంచే విద్యార్థులు రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలని స్థానిక సివిల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాసంఘం అధ్యక్షురాలు సి. హరిప్రియ అన్నారు. అమె శుక్రవారం రాజ్యాంగ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగములో ప్రాధమిక హక్కులు-పౌరుల విధులు" అంశాలపై వ్యాసరచన పోటీని నిర్వహించగా ప్రథమ బహుమతిని ఎం. స్వాతి, రెండవ బహుమతిని ఎం.నందిని, మూడవ బహుమతి శారదలు గెలిపొందారు. విజేతలకు జూనియర్ సవిల్ జడ్జి హరిప్రియ బహుమతులను పంపిణీ చేశారు. వ్యాస రచన పోటీలో పాల్గొన్న అందరి విద్యార్థులకు శుభాకాంక్షలను అందించారు. ఈకార్యక్రమంలో న్యాయావాదుల సంఘం కార్యదర్శి వెలమల అప్పలనాయుడు, న్యాయవాదులు పంచిరెడ్డి అర్జునరావు, పల్లి వాసుదేవరావు, శ్రీధరరాజు, ధర్మారావు, తిరుమలరావు, పూజారి వాసుదేవరావు, సీనియర్ న్యాయవాదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు అందరూ సహకరించాలి

**విశాలాంధ్ర-సోంపేట :** ఖరీఫ్ ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో పిఎసిఎస్, డిసిఎంఎస్ సంస్థలు రైతులకు అన్నివిధాలుగా సహకరించాలని తహశీల్దార్ రమేష్‌కుమార్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఇందుకు సంబంధించి ఎంపిడిఓ వెంకటరమణ, వ్యవసాయాధికారి నర్సింహమూర్తి తదితరులతో కలిసి సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలులో వ్యవసాయ సహాయకులు, సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, వలంటీర్లుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ధాన్యం తేమ శాతాన్ని శ్రద్ధగా పరిశీలించారు. 17శాతం లోపల ఉండేటట్లు ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని కోరారు. రైతులు మిల్లుల వద్దకు వెళ్లే పని లేదని, రైతు భరోసా కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సిఇఓ నారాయణరావు, డిసిఎంఎస్ ప్రతినిధి రాజేష్, ఆర్ట్స్ సంస్థ ప్రతినిధి ప్రియాంక, సిఎస్‌డిటి కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో ప్రభుత్వ వైఫల్యాలు

**విశాలాంధ్ర-ఆమదాలవలస :** వైసిపి ప్రభుత్వం నిర్ణయాలతో ఇదేం కర్మ రాష్ట్రానికి అంటూ ప్రజలు వాపోతున్నారని టిడిపి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, మాజీ విప్ కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం చంద్రబాబు నింపిన మనోధైర్యంతో ఇదేం కర్మ మన రాష్ట్రానికి పేరిట పట్టణంలోని లక్ష్మిడిపేట పరిధిలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ప్రజలు పడుతున్న కష్టనష్టాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ దురాగత పాలనకు అంతం పలకాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమానికి ప్రజల ఆదరాభిమానం లభించడంతో మరింత ఉత్సాహంగా వినూత్న పంతాలో ముందుకు సాగారు. రోజురోజుకీ పెరుగుతున్న ధరలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా టిడిపి నిలదీస్తున్నప్పటికీ కనీస స్పందించకుండా మొద్దు నిద్రలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. ప్రస్తుతం టిడిపి అనుసరిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజాస్పాందనను చూసి ఓర్వలేక ఆంక్షలు విధిస్తున్నారని దుయ్యబట్టారు. మొదలవలస రమేష్, తమ్మినేని గీతాసాగర్, బోనెల అప్పారావు, ఆంజనేయులు, నాగేశ్వరరావు, బోర గోవిందరావు, ఇందిరాపు విశ్వనాథం, వెంకటేశ్వరరావు, గురయ్యా లక్ష్మిడిపేట గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజ్యాంగ వ్యతిరేక పాలనతో రాష్ట్రాభివృద్ధి శూన్యం

## ఎమ్మెల్యే బెందాళం అశోక్

**విశాలాంధ్ర-కవిటి :** రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేక పాలనతో రాష్ట్ర అభివృద్ధి శూన్యంగా మారిందని ప్రజలు ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అంటూ గగ్గోలు పెడుతున్నారని ఎమ్మెల్యే బెందాళం అశోక్ మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని కొత్త కొజ్జిరియా గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అశోక్ ప్రారంభించి గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో ప్రజా స్వామ్య వ్యవస్థలో ప్రజా స్వామ్యం అన్నపదానికి అర్థమే మారిపోయిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాలరాసి అనైతికమైన అప్రజాస్వామిక విధానాల ద్వారా ప్రజల గొంతును అణిచి వేయాలని వైకాపా ప్రబుత్వం కుట్రపన్నుతున్న దన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాలరాస్తూ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ పాలనలో ప్రజలందరూ రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అని గగ్గోలు పెడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా ముందుకెళ్ళాలి

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**విశాలాంధ్ర-కోటబొమ్మాళి:** రాష్ట్ర ప్రభుత్వం అవలంభించే ప్రజా వ్యతిరేక విధానాలపై గ్రామ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పోరాడాలని, తెదేపా నాయకులపై కక్ష పూరితంగా చేసే విధాలను అడ్డుకోవాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం అచ్చెన్నాయుడు నిమ్మాడ గ్రామంలో తన క్యాంపు కార్యాయలంలో ఉన్నారన్న విషయం తెలుసుకన్న కార్యకర్తలు, నాయకులు జిల్లా నలుమూలలు నుంచి పెద్ద ఎత్తున ఆయన కలుసుకొని తమ సమస్యలు తెలియజేశారు. ఈసందర్భంగా అచ్చెన్నాయుడు వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన చేస్తుందని దీంతో ప్రతి ఒక్కరు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలతోపాటు ప్రతీ కార్యకర్తకు, నాయకులకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అయితే మరో రెండేళ్ళు ఓపిక పడితే మళ్ళీ టీడీపీ అధికారంలోకి వస్తుందని అప్పటి వరకు ఈ సమస్యలు ధైర్యంగా ఎదుర్కోవాలని కార్యకర్తలను పిలుపు నిచ్చారు. అలాగే వజ్రపుకొత్తూరు, నరసన్నపేట, సంతబొమ్మాళి, నందిగాం మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి తమ తమ గ్రామ సమస్యలు తెలియజేశారు. ముఖ్యంగా కోటబొమ్మాళి మండలం కొత్తపల్లి పంచాయతీనుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు అచ్చెన్నాయుడును కలిసి తమ సమస్యలు తెలియజేశారు.

# జగనన్న కాలనీ ఇల్లు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి

**విశాలాంధ్ర-కవిటి :** జగనన్న కాలనీ ఇల్లు నిర్మాణ లబ్ధిదారులకు గ్రామ సమైక్య సంఘ సభ్యులు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారుల ఇల్లు నిర్మాణాలు చేపట్టే విధంగా అవగాహన కల్పించి నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని సోషల్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్ చెన్నూరు మల్లేశ్వరరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక మహిళా సమైక్య భవనంలో మండల సమైక్య ఆధ్వర్యంలో ఏపిఎం గోవింద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మల్లేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న కాలనీ ఇల్లు నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి 1,80 లక్షల రూపాయలు అందజేస్తారని, ఉచితంగా ఇసుక, మార్కెట్ ధరకంటే తక్కువ ధరకు సిమ్మెంటు అందజేస్తారని తెలిపారు. కాలనీలో మౌలిక సదుపాయాల కింద రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, నీరు తదితర సదుపాయాలు కల్పిస్తారని తెలిపారు. గ్రామ సమైక్య సంఘ సభ్యులు ప్రతి ఇల్ల లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇల్లు కట్టుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసి లక్ష్మి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తేజేశ్వరరావు ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ

**విశాలాంధ్ర-హిరమండలం :** మండలంలో లోకొండ,గొట్ట లక్ష్మీపురం గ్రామాలలో ఇంటింటికి సిరిపురం కార్యక్రమంలో సిరిపురం అనుచరులు, మిత్ర బృందం కలిసి ప్రతి ఇంటికి వెళ్లి సిరిపురం కరపత్రాలు పంపిణీ చేసి సిరిపురం తేజేశ్వరరావు యొక్క విధి విధానాలను వివరించారు.సిరిపురం తేజేశ్వర్ రావు లాంటి స్థానిక నాయకులు మన నియోజవర్గ అభివృద్ధి కోసం చాలా అవసరమని కావున అందరం కలిసి ఆయనని అసెంబ్లీకి పంపిస్తే మన నియోజకవర్గం అభివృద్ధి అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో పడాల షణ్ముఖ రావు,గెద్దం తారకేశ్, పడాల తిరుపతి రావు, మామిడి మోహన్‌రావు, సిరిపురం యువసేన, తదితరులు పాల్గొన్నారు.

# మూడో విడత ఆసరా నిధులు విడుదల

**విశాలాంధ్ర-ఆమదాలవలస:** స్వయం శక్తి సంఘాల్లో అర్హులైన మహిళలందరికీ ప్రభుత్వం మూడవ విడత వైయస్సార్ ఆసరా మొత్తాలను విడుదల చేసే నిమిత్తమై సంఘాల పనితీరు, పుస్తక నిర్వహణతోపాటు సభ్యులందరి బయోమెట్రిక్ ను తీసుకుంటున్నట్లు వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. తొగరాం పంచాయతీ ఇసకలపేట సంఘాల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి గత రెండు విడతల మొత్తాలను సంఘాల ద్వారా సభ్యులకు చెల్లించిన విషయం మీకు అందరికీ తెలిసిందే, ప్రభుత్వం మీకు అందిస్తున్న ఆసరా మొత్తాలతోపాటు, మీ జీవనాపాదులను మెరుగుపరుచుకునే నిమిత్తం అవసరమైన ఆస్తులను కొనుగోలుచేసే నిమిత్తం కావలసిన అప్పులను కూడా మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం, గ్రామ సంఘాల ద్వారా శ్రీనిధి రుణాలు ,బ్యాంకు లింకేజీలు, ఇవ్వనున్నట్లు తెలిపారు. సంఘ సభ్యులు ఐదు లక్షలలోపు రుణాలను గడువు దాటకుండా, బకాయిలు లేకుండా, చెల్లించిన అన్ని సంఘాలకు వైయస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల పథకాలను సద్వినియోగం చేసుకొని మీ మీ పిల్లలను చక్కగా చదివించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ సంఘం ప్రతినిధులు అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి, తోపాటు క్లస్టర్ కోఆర్డినేటర్ చంద్రరావు, వివో ఏ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పనులు వేగవంతం చేయండి

## పలాస మండల ఎంపీపీ ఉంగ ప్రవీణ

**విశాలాంధ్ర-పలాస:** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం భాగంగా పంచాయతీల్లో గుర్తించిన ప్రజా అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని పలాస మండల ఎంపీపీ ఉంగ ప్రవీణ అన్నారు. మండలంలోని రెంటికోట పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు తాత్సరం జరగకూడదని, నాణ్యతలో రాజీ పడవద్దని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. గుర్తించిన పనులను ప్రారంభించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతకుముందు రెంటికోట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. రోగులకు వైద్యులు అందిస్తున్న సేవలు, అందుబాటులో ఉన్న మందులు తదితర అంశాలపై ఆరా తీశారు. ఎంపీపీ ప్రవీణ తో పాటుగా వైసీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయి కృష్ణ, రెంటికోటి సర్పంచ్ శాసనపూరి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# ముఖలింగేశ్వరస్వామి ఆదాయం రూ.12.03 లక్షలు

**విశాలాంధ్ర-జలుమూరు:** శ్రీముఖలింగేశ్వర స్వామి ఆలయానికి కార్తీకమాసంలో వచ్చిన ఆదాయం రూ. 12.03 లక్షలు అని ఈవో పి. ప్రభాకరరావు తెలిపారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ద్వారా రూ. 2,85,800, రుద్రాభిషేకం ద్వారా రూ. 4,940, కేశఖండన ద్వారా రూ. 14,025, స్థలపురాణం పుస్తకాలు విక్రయించగా రూ. 4,360, ఫోటోలు విక్రయించగా రూ. 3,250, హుండీ ద్వారా వచ్చిన రూ. 8,78,949, ఇతర మార్గాల ద్వారా రూ. 11,701 ఆదాయం వచ్చిందని తెలిపారు.

# రాయితీపై విత్తనాల పంపిణీ

## వ్యవసాయధికారి దానకర్ణుడు

**విశాలాంధ్ర-మెళియాపుట్టి:** ఎన్ ఎఫ్ ఎస్ ఎం క్లస్టర్లో రాయితీపై మొక్కజొన్న, పొద్దుతిరుగుడు విత్తనాలను రైతులకు పంపిణీ చేయడం జరిగిందని వ్యవసాయ అధికారి దానకర్ణుడు తెలిపారు. మండలంలో గల కొసమాల రైతు భరోసా కేంద్ర పరిధిలో రైతులకు రాయితీ పైన మొక్కజొన్న, పొద్దుతిరుగుడు విత్తనాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి విధానం పైన ఆసక్తి చూపించాలని, పంట మార్పిడి విధానం అవలంబించడం వలన నేల సారవంతం అవడంతోపాటు పంట దిగుబడులు కూడా పెరిగే అవకాశం ఉన్నదన్నారు. మొక్కజొన్న పంటలో అవసరమై నటువంటి పురుగుమందులు, తెగులు మందులు కూడా రాయితీ పై అందించనున్నట్లు తెలియ జేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు బాలరాజు, సర్పంచ్ రవికుమార్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు యమున, రైతులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యం

## ఐతమ్‌లో రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్‌రావు

**విశాలాంధ్ర-టెక్కలి :** మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా అంతర్జాతీయ మానవహక్కుల అసోసియేషన్ ఆఫ్ ఇండియా కృషి చేస్తుందని ఏపి రాష్ట్ర అధ్యక్షుడు పి.రామ్మోహనరావు చెప్పారు. విద్యార్థులకు మానవ హక్కులు-భాద్యతల గూర్చి చైతన్యపరిచేందుకు శుక్రవారం ఐతమ్ ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు. ఎక్కడైనా హక్కులకు భంగం కలిగిన పక్షంలో బాధితులకు రక్షణగా ఉంటూ పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు. విద్యాహక్కు ప్రశ్నించే హక్కుల గూర్చి రాష్ట్ర కార్యదర్శులు నాగక్రిష్ణారావు, ఎస్.అన్నాజీరావులు వివరించారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలి తప్ప మార్కుల కోసం, సర్టిఫికేట్లకోసం చదకూడద ని, సమాజం కోసం అధ్యయనం చేయని వారు ఎన్ని మార్కులు సాధించినా రాణించలేరని హెచ్ఆర్ఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.దామోదరరావు, కె.వి.ఎస్. నాయుడులు హితవు పలికారు. టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలకు రాష్ట్రంలో ఒక మంచి గుర్తింపు ఉందని ఆ గుర్తింపుకు తగినట్టుగా విద్యార్థులు క్రమశిక్షణతో వ్యవహరించి విద్యాభ్యాసం చేయాలన్నారు. జూనియర్లను సోదర భావంతో చూసి ప్రతీ ఒక్కరూ చదువుకొనే హక్కును కల్పించాలని కోరారు. ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు మాట్లాడుతూ మానవహక్కులు పరిరక్షించబడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ తమ హక్కులను కాపాడుకుంటూ ఎదుటి వారి హక్కులకు భంగం కలగకుండా వ్యవహరించాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, ఎన్ఎస్ఎస్ పి.ఓ. డాక్టర్ బి. బలరాంలు ఈ సదస్సు అవస్యకతను వివరించారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# అధికారుల అలసత్వానికి సిబ్బందికి శిక్ష

- లేని భూమి... ఉన్నట్టు పట్టా
- అధికారులు దృష్టిపెడితే మరిన్ని అంశాలు

**విశాలాంధ్ర-ఆమదాలవలస:** రెవెన్యూ అధికారుల అలసత్వానికి కిందిస్థాయి ఉద్యోగులు సమిధులుగా మారక తప్పడంలేదు. ఏచరిత్ర చూసిన ఏమున్నదిలే అన్నట్టు అధికారుల తీరు వెల్లడవుతుంది. ఉన్నవి లేనట్టుగాను లేనివి ఉన్నట్టుగాను చూపించడంలో ఎవరికి వారుగా పోటీపడి పనిచేస్తున్నట్లు ఆముదాలవలస రెవెన్యూ కార్యాలయం చూస్తే తెలుస్తుంది. ఇటీవల కాలంలో పెండింగ్లో ఉన్న ఎన్నో భూములను వన్‌బీలు చేయించుకున్న అంశాన్ని గమనిస్తే అధికారులు అవినీతి బయటపడుతుంది. ప్రతిపనికి ఓరేటు అంటూ ఇటు సిబ్బంది అటు అధికారులు మీసేవలో చోటుచేసుకున్న అంశాలు ఉన్నతాధికారులు దృష్టిసారిస్తే బయటపడనున్నాయి. ఆముదాలవలస రెవెన్యూలో జరిగిన అక్రమాలను పరిశీలిస్తే జగనన్న ఇళ్ల కాలనీ నిర్మాణానికి వంజంగిలో స్థలాన్ని ప్రభుత్వం సేకరించింది. అందులో ఒక రైతుకు సుమారు 90 సెంట్లకు ప్రభుత్వం మొత్తాన్ని కూడా చెల్లించింది. అంతటితో ఆ రైతు ఆగక మరి కొంచెం ముందుకు వెళ్లి తనకి 1975లో పట్టా ఉందని అందుకు తగిన ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి సంబంధిత ఎమ్మార్వో కార్యాలయంలో అధికారికంగా పత్రాలు ధ్రువీకరణ చేయించుకున్నాడు. అదే స్థలంలో నిర్మాణాలు లబ్ధిదారులు చేపట్టేందుకు యత్నించగా న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఆపనులను నిలిపివేయించారు. అందుకు సంబంధించి కలెక్టర్ వద్ద పూర్తి స్థాయి సమాచారం ఉండటంతో లబ్ధిదారులకు నిర్మాణాలు చేపట్టి అందించాలని పలుమార్లు ఆదేశించినప్పటికీ సిబ్బంది అక్కడ జరిగిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో ఉన్నతాధి కారులకు నివేదించడంలో వైఫల్యం చెందారు. దీంతో పనులు నేర్చుకోవడం ప్రభుత్వం నుంచి ఒత్తిడి మొదలు కావడంతో ఉన్నతాధికారులు చర్యలకు ఉపక్రమించారు.

**- లేని భూమి ఉన్నట్టు...** లేని భూమిని ఉన్నట్టు రికార్డుల్లో చూపిస్తూ అందుకు తగిన పత్రాలను ఒక రైతుకు అందచేయటంలో ఉన్నత అధికారులు కీలక పాత్ర పోషించారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వంజంగి గ్రామ కంతం ప్రభుత్వ భూమి 4ఎకరాల 60 సెంట్లు ఉన్నది. ప్రభుత్వం కొనుగోలు చేసిన మేరకు సంబంధిత రైతులకు నిర్దేశిత మొత్తాలను అందించారు. ప్రస్తుతం కోర్టుకు వెళ్లిన రైతు భూమికి తగ్గ పరిహారం పొంది ఉన్నాడు. ఇటీవల రెవెన్యూ కార్యాలయంలో ఫైల్ మార్పిడి కార్యక్రమం జోరుగా సాగుతుందన్న విమర్శలు కొనసాగుతున్న నేపథ్యంలో అక్కడ ఉన్న భూమికి సంబంధించి రెండు ఎకరాల 60సెంట్లు తనది అంటూ అధికారులతో ధృవీకరణ పత్రాలు పొంది ఉన్నారు. ఆ పాత్రలతోనే కోర్టును ఆశ్రయించడం తో పనులు నిలిచిపోయాయి.

**- సస్పెండ్ అయినా విధి నిర్వహణలోనే...** వంజంగి సచివాలయ వీఆర్వో సర్వేయర్ గురువారం సస్పెండ్ చేసిన ఉత్తర్వులు అందించినప్పటికీ విధినిర్వహణలోనే శుక్రవారం కూడా ఉన్నారు. వారి ఆధ్వర్యంలోని నిర్మాణాలు జరుగుతున్నాయని తెలుపుతున్నారు. కొన్ని నెలల క్రితం వారిని విధుల నుంచి తొలగించి నప్పటికీ అప్పటినుండి అధికారం గానే సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే నిన్న ఉత్తర్వులు అందిన తర్వాత కూడా పనులు చేస్తున్నట్టు తెలిసింది. చేయని తప్పుకు తాము బాధ్యుల మైనమని సస్పెండ్ అయినవారు ఆరోపిస్తున్నారు. చేసిన తప్పుకు మేము బలైయ్యామని వాపోతున్నారు.

**ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే లోపాలు ఎన్నో..** ఉన్నతాధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే మండలంలో మరెన్నో భూవివాదాలు వెలుగులోకి వస్తాయని పలువురు అంటున్నారు. మునుపే అన్నడు లేని విధంగా ఇటీవల కాలంలో ఎన్నో భూమి పత్రాలు ఆక్రమణదారు చెరలోకి చేరాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వంజంగి తరహా అక్రమాలు అన్ని గ్రామాల్లో చోటు చేసుకున్నట్లు పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి మోసపోయిన లబ్ధిదారులకు న్యాయం చేయాలని సర్వత్ర కోరుతున్నారు.

# ప్రగతి బాటలో గ్రామాలు : స్పీకర్ తమ్మినేని

**విశాలాంధ్ర-బూర్జ :** ఆమదాలవలస నియోజకవర్గంలో ఉండే ప్రతి గ్రామం ప్రగతి బాట పట్టించడమే తన ఆశయమని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శుక్రవారం బూర్జ మండలం తోటవాడ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన చేశారు. గ్రామంలో రెండు కోట్ల 62 లక్షలతో ఇటీవల వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. 17.50 లక్షల అంచనాలతో వైయస్సార్ ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు. గ్రామస్థాయిలో ఆరోగ్య సేవలో సంపూర్ణంగా విస్తరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో విలేజ్ క్లినిక్‌ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ 1. కోటి రూపాయల వ్యయంతో జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి కులాయలకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్యవంతమైన త్రాగునీరు అందించడమే ఈ పథకం ఉద్దేశ్యం అన్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల్లోనూ సరవేగంగా జలజీవన్ మిషన్ పనులు కొనసాగుతున్నాయన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్పీకర్ ప్రారంభించారు. దళారీ వ్యవస్థకు రైతులు దూరంగా ఉండేలా, ప్రభుత్వమే రైతులకు మేలు చేకూర్చేలా ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. గ్రామంలో ఏళ్ల తరబడి సేవలందిస్తున్న బీసీ హాస్టల్ భవనాలు శిథిలావస్థకు చేరిన విషయాన్ని గ్రామస్తులు స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిని మరమ్మత్తులు చేయించేలా నిధులు విడుదలకు చర్యలు చేపడతానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే సురేష్ ఎమ్మార్వో ఎస్ రమణమూర్తి ఎంపీపీ కార్నేన దీవ, జడ్పిటిసి బెజ్జ పురపు రామారావు, రాష్ట్ర ఔట్సోర్సింగ్ డైరెక్టర్ మండల పార్టీ అధ్యక్షులు ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు ముదుమూరు సూర్యారావు, కర్ణం కృష్ణం నాయుడు, డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, కరనేన నాగేశ్వరరావు, స్థానిక నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి రాంబాబు, సర్పంచ్ సూర ఆనందరావు, సర్పంచ్ గండివలస వెంకటరమణ, ఎంపీటీసీ గుంద్ర సుధాకర్, మండల పార్టీ కార్యదర్శి ఇసాయి వెంకట్రావు మరియు వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీముఖలింగం హుండీ లెక్కింపులో అవకతవకలు

**విశాలాంధ్ర-జలుమూరు:** శ్రీముఖలింగం హుండీ లెక్కింపులో అవకతవకలు జరిగాయని గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు, సామాజిక కార్యకర్త నాయుడుగారి రాజశేఖర్ తెలిపారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

హుండీ ఆదాయం బుధవారం లెక్కిస్తే కొన్ని పత్రికలకు మాత్రమే బుధవారం సమాచారం అందించారని, ఇతర మీడియాకు, భక్తులకు గురువారం

# సొండికుల సంక్షేమ సంఘం భవనాలు ప్రారంభం

**విశాలాంధ్ర-రణస్థలం:** కవిటి మండలం కొత్త కొజ్జిరియా గ్రామంలో 4వ తేదీ ఉదయం 10-00 గంటలకు సొండికుల సంక్షేమ సంఘం భవన సముదా యంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపం, అదనపు భవనంతో పాటు వంటశాల ప్రారంభోత్సవం చేయనున్నట్లు రాష్ట్ర సొండికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రత్నాల కాశీవిశ్వనాథ్ చౌదరి శుక్రవారం రణస్థలం వచ్చిన సందర్భంగా స్థానిక విలేకరు లకు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, సొండి కుల సంక్షేమ సంఘం ప్రతినిధులు మొగిలి పురి సింహాచలపతి, కదంబాల దినేష్ కుమార్, సాహుకారి దివాకరరావు, పాండవ భారతి శ్రీనివాసరావు, లాభాల స్వర్ణమణి, పాండవ చంద్ర శేఖర్, మొగిలి పురి వెంకట్రామయ్యతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛతీష్గఢ్ తదితర రాష్ట్రాలకు చెందిన సంఘ సభ్యులు హాజరవు తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా భారీ ఎత్తున వనభోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఒబిసి, ప్రత్యేక సొండికుల కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రణాళికలు తదితర అంశాలపై మాట్లాడనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సొండి కులస్తులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.